## గౌరవ న్యాయమూర్తి శ్రీ కె. సురేందర్

## క్రిమినల్ అప్పీల్ నెం. 49/2022

**తీర్పు:-**

1. ఐ పి సి సెక్షన్ 304-II కింద పదేళ్ల కఠిన శిక్ష, అనుభవించాలని మరియు జరిమానా చెల్లించాలనే దోషిత్వ నిర్ణయ తీర్పుపై వ్యాధితులై ప్రస్తుత అప్పీలు దాఖలు చేయిబడింది.

2. క్లుప్తంగా చెప్పాలంటే. ప్రాసిక్యూషన్ కేసు ఏమితంతే అప్పీలు 23.05.2019 న మరియు అతని సొంత అన్నయ్యను చంపాలనే ఉద్దేశంతో అతని కడుపులో కూరగాయల కత్తి తో పొడిచాడు. దాడి తరువాత, మృతుడు కుప్పకూలి పోయాడు. మరియు అప్పిలు దారుడు తన ఎడమ చేతి మణికట్టును కత్తితో గాయ పరచుకున్నాడు.

3. పి.డబ్యూ.1 మృతుని యొక్క మరియు అప్పీలు దారుని పెద్ద సోదరుడు. పి.డబ్ల్యూ .3 పి.డబ్ల్యూ .1 యొక్క భార్య. పి డబ్ల్యూ 1 నుండి 3 వరకు, కుటుంబ సభ్యులు, అప్పీలుదారు అతని తల్లి మధ్య డబ్బు ఇవ్వడం కోసం ఘర్షణ జరిగిందని, మరియు చనిపోయిన వ్యక్తి జోక్యం చేసుకున్నపుడు , అప్పీలు దారు తన పెద్ద సోదరుడిని కత్తితో పొడిచి, తన ఎడమ చేతి మణికట్టును కోసుకున్నాడు.

4. మొదట్లో , ఐ పి సి సెక్షన్ 307 కింద 23.05.2019 నా కేసు నమోదు చేయగా, తరవాత 28.05.2019 న మృతుడు మరణించిన తరువాత, చట్టం యొక్క ఐపీసీ సెక్షన్ ను 302 గా

మార్చబడింది.

5. పి ఎం ఇ సమయంలో వైద్యాధికారి–పి. డబ్ల్యూ–11 మూడు కుట్లు వేసిన గయాలను, ఒక చితికిన గాయాన్ని కనుగొన్నారు. విచారణ సమయంలో అప్పీలు దారు సోదరులైన పి.డబ్ల్యూ.1 మరియు 2 వారు ఆరోపిత సంఘటన జరిగిన సమయంలో అక్కడ లేరని సాక్ష్యం ఇచ్చారు మరియు ప్రతికూల సాక్షులుగా ప్రకటించబడ్డాయి మరియు ప్రతి పరీక్ష చేయబడ్డారు అంతే గాకుండా, పి.,డబ్ల్యూ 3 ఆమె వంట గదిలో వంట చేస్తున్నటు సాక్ష్యం ఇచ్చింది మరియు ప్రాసిక్యూషన్ కేసును బలపర్చ లేదు అయితే ఆమె గదిలోకి వచ్చినప్పుడీ, కత్తి రక్తంతో నెల మీద పడిందని, మరియు మృతుని కడుపు పై గాయాలు వున్నటు పి.డబ్ల్యూ.3 పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులలో, సాక్షులు ప్రాసిక్యూషన్ కేసుకు ప్రతికూలంగా మారినప్పటికి మృతుడు మరియు అప్పీలుదారు తప్ప, గదిలో వీరెవ్వరు లేరు మరియు అప్పీలు దారు తన సోదరుడికి గాయాలు కలిగించడాని మరియు దౌర్జన్యమునకు పశ్చాత్తాపం చెంది తన ఎడమ చేతి మణికట్టు గాయపర్చుకుని ఆత్మ హత్య చేసుకోవడానికి ప్రయత్నించాడని ప్రాసిక్యూషన్ అంచనా వేసింది. మూడవ వ్యక్తి గదిలోకి ప్రవేశించి మృతుడికి అప్పీలు దారుని గాయపర్చినది ప్రతివాదులు కేసు కాదు. ఆ కరనంగా, రికార్డు లోని సాక్ష్యం ఆధారంగా, ఆ గాయాలను కలిగించింది అప్పీలుదారుడు తన అన్నకు ఆ గాయాలను కలుగ చేసినందుకు పశ్చాత్తాప పది వెంటనే ఆత్మహత్య చేసుకోవడానికి తనకు తను గాయ పర్చుకున్నది అప్పీలు దారుదేనని నిర్ధారించుకోవచ్చు

6. పరిస్థితుల దృష్ట్యా సక్ష్యులు ఆధారంగా ఆ గాయాలను చేసిన వ్యక్తి అప్పీలు దారుదని విచారణ కోర్టు సరియైన నిర్ధారణకు వచ్చినది సాక్ష్య చట్టము సెక్షన్ 106 కింద నిబంధనను ఉపయోగించింది మరియు ఆ గదిలో ఏమి జరిగిందో న్యాయస్థానానికి ఋజువు చేయుటలో అప్పీలు దారు వైఫల్యం చెందడానికి కారణం, విచారణ కోర్టు అప్పీలు దారుని దోషిగా కనుగొనుట

7. రికార్డులోని సాక్ష్యము నుండి కనుగొనుదానిబట్టి, కుటుంబంలో ఒక కోట్లట జరిగింది. మరియు ఉద్రిక్తత కూడిన వాతావరణంలో అప్పీలు దారు మృతుడిపై దాడి చేశాడు అయితే, అతను చేసిన పని తన సోదరుడిని తీవ్రంగా గాయపరచిందని, మృతుని పై గాయాల కరణంగానే శిక్షించు కోవాలని తనను తాను కోసుకున్నాడని అతను వెంటనే గ్రహించాడు. ఆయన మానసిక ఆందోళన లో తన చర్యల ఫలితాన్ని గ్రహించలేని తాత్కాలిక ఉన్మాదంలో వునట్లు కనిపించుచునది. ముందస్తు ఆలోచనల లేని చర్యతో కూడిన కేసుగా పరిస్థితుల నుండి అప్పీలు దారుని మానసిక స్థితిని గ్రహించవచ్చును. ఆ క్షణం లో తీవ్రంగా స్పందించినాడు అయితే తన సొంత సోదరుడిని కత్తితో పూడిచి నట్టు గుర్తించి తనకు తాను శిక్షించుకోవడానికి అతని ఎడమ మణికట్టును కోసుకున్నాడు ఈ విచిత్రమైన వాస్తవాలు మరియు పరిస్థితులలో, శిక్షను ఇప్పటికే అనుభవించిన కాలానికి తగ్గించవచ్చు.

8. ఈ పరిస్థితులలో, ఐపిసి సెక్షన్ 304-II కింద నేరం రుజువైంది అయితే, ఇప్పటికే అనుభవించిన కాలానికి జైలు శిక్ష తగ్గించారు.అతని వెంటనే విడుదల చేయవలెను.

9. దీని ప్రకారం, అప్పీల్ పరిష్కరించబడినది.దీనికి కొనసాగింపుగా, వివిధ విషయముల పిటిషన్లు ఏవైనా పెండింగ్ లో వుంటే, అన్ని ముగించబడినవి ఏవైనా జామీను బాండ్లు వుంటే విడుదల చేయిబడినవి.

**కె. సురేందర్ – న్యాయమూర్తి**

తేదీః 29.04.2022